మంచినీటి సమస్య పరిష్కారిస్తా: ఎమ్మెల్యే గౌతు శిరీషా

విశాలాంధ్ర - పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కారిస్తానని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా అన్నారు. శనివారం 30, 04 వార్డుల్లో మంచినీటి పైపు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా మున్సిపాలిటీ ప్రజలు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, వాటికి చెక్ పెడతామని అన్నారు. నెల రోజుల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు మంచినీటి నీరు అందించాలని కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు డొక్కరి శంకర్, సురేష్, కొరికాన శంకర్, టంకాల రవిశంకర్, గురిటి సూర్యనారాయణ, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, పాల్గొన్నారు.

జైహింద్ ఫౌండేషన్ వితరణ

విశాలాంధ్ర - కవిటి: కవిటి మండలం కన్నుపుట్టుగ గ్రామానికి చెందిన యువకుడు వెంకటేష్ బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ వైజాగ్‌లోని గీతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం కోమాలో ఉన్న అతను వారం రోజులు చికిత్స పొందితే బ్రతికే అవకాశం ఉంది. అందుకు

రూ.4 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెబుతున్నారు. కుటుంబ పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో జైహింద్ ఫౌండేషన్ సభ్యులు శనివారం రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మరింత మంది దాతలు ముందుకొచ్చి వెంకటేశును ఆర్థికంగా ఆదుకోవాలని జైహింద్ ఫౌండేషన్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

విశాలాంధ్ర - కొత్తూరు: సంక్రాంతి పండగ సందర్భంగా కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ చింతాడ ప్రసాదరావు అన్నారు. చట్ట వ్యతిరేకమైన ఆటలు ఆడటం గానీ, నిర్వహించడం గానీ చేయరాదన్నారు. బహిరంగంగా మద్యపానం చేయటం నేరం అన్నారు. చేసిన యెడల పోలీస్‌లు చట్ట పరంగా తీవ్రమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అందవరం వెంకట్ సురేష్

విశాలాంధ్ర - హిరమండలం: వైసీపీ శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శిగా హిరమండలంకు చెందిన అందవరం వెంకట్ సురేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని పార్టీ

బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు. తనపై ఇంత నమ్మకం పెట్టుకున్న పాతపట్నం నియోజకవర్గమాజీ శాసన సభ్యులు రెడ్డి శాంతికి కృతజ్ఞతలు తెలియజేశారు. హిరమండలం మేజర్ పంచాయతీ సర్పంచ్ దేవుదల సందరమ్మ పోలయ్యతోపాటు ఉప సర్పంచ్ వి.బాలరాజు, వార్డు సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సురేష్‌కు అభినందనలు తెలియజేశారు.

వైసీపీ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులకు సన్మానం

విశాలాంధ్ర - నరసన్నపేట: స్థానిక వైసీపీ కార్యాలయంలో శనివారం వైసిపి జిల్లా నూతన కార్యవర్గ సభ్యులను జిల్లా వైసిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సన్మానం చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా నరసన్నపేట నియోజకవర్గం నుండి ఉపాధ్యక్షులుగా బగ్గు రామకృష్ణ, అధికార ప్రతినిధిగా కరిమి రాజేశ్వరరావు, ఆర్గనైజేషన్ కార్యదర్శులుగా మొజ్జాడ శ్యామలరావు, చీపురు కృష్ణమూర్తి, యాక్టివిటీ కార్యదర్శులుగా, రావాడ రామారావు, యాళ్ళ శ్యామసుందర్ ఎన్నిక కాబడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆరంగి మురలీధర్, వైసిపి నాయకులు చింతు రామారావు, కెసిహెచ్‌బి గుప్తా, సురంగి నర్సింగరావు, బగ్గు రమణయ్య, రాజాపు అప్పన్న, యాళ్ళ జగన్నాధరావు, సతివాడ రామినాయుడు, బొబ్బాది ఈశ్వరరావు, తోట భార్గవ్, కోటిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన డ్వాక్రా బజారు

విశాలాంధ్ర-మందస: సిక్కోలు మహిళల తమ ఉత్పత్తులను ప్రదర్శన, అమ్మకాల కోసం డ్వాక్రా బజారులో ఏర్పాటు చసిన స్టాల్స్‌ను సందర్శించి తమకు కావాల్సిన వస్తువులను కొనుక్కుంటూ ముగింపు ఉత్సవాల్లో మందస మహిళలు

ఉత్సవాంగా పాల్గొన్నారు. మందస మండలం నుంచి తెచ్చిన పాలకోవా, చిన్నబరంపురం మహిళలు తయారు చేసిన హస్తకళలు, కొయ్యబొమ్మలు పలువుర్ని ఆకట్టుకున్నాయని ఐటిడిఎ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు ఎగ్జిబిషన్‌లో మంచి స్పందన లభించిందని, మంచి సాంస్కృతిక కార్యక్రమాలని అన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు, వివోఎలు, మహిళలు పాల్గొన్నారు.

వివేకానందుడు యువతకు ఆదర్శం

విశాలాంధ్ర-కవిటి: నేటి యువతకు స్వామి వివేకానంద ఆదర్శమని ఎస్విజె కరస్పాండెంట్ బివివి ప్రసాదరావు అన్నారు. ఈ మేరకు శనివారం ఎస్ విజె కళాశాలలో ముందస్తుగా వివేకానంద జయంతి, యువజనోత్సవాలను ఎస్విజే జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.



అనంతరం ఎస్విజే కరస్పాండెంట్ బీబీవీ ప్రసాదరావు మాట్లాడుతూ హిందూ మతం గొప్పతనంను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడు అని ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్విజే జూనియర్, డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి: మంత్రి అచ్చెన్న

విశాలాంధ్ర-టెక్కలి/కోటబొమ్మాళి: జిల్లాలోని ప్రతి రైతుల దగ్గర నుంచి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రాష్ట్ర ఉన్నతాధికారులతో చరవాణిలో మాట్లాడుతూ సాంకేతిక సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అవసరమైన ట్రాక్ షీట్లు అందించాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. రైతు ఇంట పండగ వాతావరణం కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. రైతు ధాన్యం అమ్మిన నాలుగు గంటల్లోనే వారి ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. టెక్కలి నియోజక వర్గం కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్ లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరితగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన రీతిలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రధానంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు వచ్చాయి. నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దెత్తున వినతులు అందాయి. ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కింజరాపు హరివర ప్రసాద్, ఎల్.ఎల్.నాయుడు, బగాది శేషు,నాలుగు మండలలా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమీకృత కలెక్టరేట్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం: సమీకృత కలెక్టర్ కార్యాలయ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న సమీకృత కలెక్టర్ కార్యాలయ భవన సముదాయాన్ని జిల్లా రెవిన్యూ అధికారి రహదారులు, భవనాల శాఖ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి శనివారం నిర్మాణంలో ఉన్న భవనాన్ని ప్రతీ అంతస్థు పరిశీలించి ఇప్పటి వరకు నిర్వహించిన పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. నూతన కలెక్టరెట్ ఆవరణలో పార్కింగ్, సెక్యూరిటీ, ప్రహరీ గోడ నిర్మాణం తదితర పనులపై ఆర్ అండ్ బిఎస్ఈ, కాంట్రాక్టు ప్రతినిధి ఆరా తీయగా సంబంధిత మ్యాప్‌ను చూపించి వివరించారు. అనం తరం కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యతలో రాజీ లేకు ండా పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్, కలెక్టరేట్ ఏవో జి.సూర్యనారాయణ, కాంట్రాక్టు ప్రతినిధి ప్రసాద ఉన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి గోకులాలు దోహదం

- ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్: పల్లెల్లో పాడి పరిశ్రమ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మిస్తున్న గోకులాలు ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శనివారం బైరి గ్రామంలో మూడు మినీ గోకులాలను ఎమ్మెల్యే

ప్రారంభించి మాట్లాడారు. శత శాతం ఉచితంగా లబ్ధిదారులకు మినీ గోకులం నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇవి గో సంపద అభివృద్ధికి ఎంతో ఉపకరిస్తాయని అన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధి చెందడం వలన గ్రామాల్లో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందన్నారు. ఇంటి పైకప్పు నుంచి వచ్చే నీటిని భూమిలోకి ఇంకింపజేసేందుకు ఇంకుడు గుంతలు ప్రతి ఇంటి దగ్గర నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతోపాటు ఏపీవో సీతారాం, టిఏ రత్నాకర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

శారీరక దారుఢ్య పరీక్షల్లో 265 మంది అర్హత

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: పోలీసు కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో భాగంగా ఎచ్చెర్లలోని సాయుధ పోలీసు మైదానంలో శనివారం నిర్వహించిన శారీరక దారుఢ్య పరీక్షల్లో 265 మంది అర్హత సాధించారు. ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి పర్యవేక్షణలో ఈ పరీక్షలు నిర్వహించారు. 660 మంది అభ్యర్థుల హాజరుకావల్సిఉండగా, 414 మంది హాజరయ్యారు. సంక్రాంతి పండగ సెలవులు ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో కానిస్టేబుల్ అభ్యర్థులకు ఈ తేదీల్లో శారీరక దారుఢ్య పరీక్షలు ఉండవని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. ఈ నెల 16వ తేదీన కానిస్టేబుల్ అభ్యర్థులకు దారుఢ్య పరీక్షలు పునః ప్రారంభమవుతాయని చెప్పారు.

రూ.30 లక్షలతో సీసీ రహదారుల నిర్మాణం

విశాలాంధ్ర - నరసన్నపేట: పట్టణంలో జగన్నాథపురం, ముద్దాడ వీధి, కిలుగు వీధి, దేవాంగుల వీధి, కామేశ్వరీ నగర్ వీధుల్లో సుమారు రూ.30లక్షలతో అంతర్గత సిమ్మెంటు రహదారుల నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ళలో పట్టణంలోని అభివృద్ధి కుంటు పడిందని, ప్రధానమైన వీధుల్లో సి.సి రహదారులు నిర్మాణం చేయకుండా, అనవసరమైన స్థలాల్లో సిసి రహదారులు నిర్మాణం చేయటం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లో పట్టణంలో, గ్రామాల్లో మారుమూల వీధుల్లో కోట్లాది రూపాయలు వెచ్చించి, సిసి రహదారుల నిర్మాణం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ వైస్ సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, నరసన్నపేట వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ శిమ్మ చంద్రశేఖర్, టిడిపి నాయకులు గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, బోయిన సతీష్, జామి వెంకటరావు, వీస కృష్ణ, నకలాభక్తుల గోవిందరావు, సరిపల్లి మధు, పూతి రమణ, వూణ్ణ వేంకటేశ్వరరావు, నేతింటి విశ్వేశ్వరరావు, బతకల గోపి, బలగ ప్రహర్షకుమార్, కింజరాపు చిన్నవాడు, దొడ్ల మల్లేశ్వరరావు, చలపాక మల్లేశ్వర రావు, బోయిన ఆనందరావు పాల్గొన్నారు.

చిక్కాలవలసలో...: మండలంలోని చిక్కాలవల గ్రామం నుండి మామిడివలస గ్రామం వరకూ, మామిడివలస గ్రామం నుండి కుద్దాం గ్రామం వరకూ రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.90లక్షలతో సిమ్మెంటు రహదారి నిర్మాణం కోసం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి భూమి పూజ చేసి, కొబ్బరికాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్, రోణంకి కృష్ణంనాయుడు, నరసన్నపేట వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్, శిమ్మ చంద్రశేఖర్, టిడిపి నాయకులు భైరి భాస్కరరావు, ముంజ రంగనాయకులు, జల్లు చంద్రమౌళి, చెట్టు కృష్ణమూర్తి, గొద్దు చిట్టిబాబు, వంజల రామరాజు, వెలుగు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే అశోక్

విశాలాంధ్ర - సోంపేట: గ్రామీణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ పేర్కొన్నారు. ఇచ్ఛాపురం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ దాసరి రాజుతో కలిసి శనివారం రామయ్యపట్నం, గొల్లగండి గ్రామాల్లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రహరీగోడ, ఆయా గ్రామాల్లో 5 సిమెంట్ రోడ్లు, ఎంపీ ల్యాడ్ నిధులతో నిర్మించిన సామాజిక భవనం, బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్లక్ష్యానికి గురైన గ్రామాల రూపురేఖలను మార్చుతున్నామని పేర్కొన్నారు. కూటమి పార్టీలకు ఎల్లవేళలా అండగా ఉండే మత్స్యకారులకు ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు. అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. గొల్లగండి, రామయ్యపట్నం గ్రామాల మధ్య నిర్మాణానికి నోచుకోని రహదారిని త్వరలో నిర్మించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన మత్స్యకారులకు అవసరమైతే అటవీశాఖ స్థలాల్లో ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని అన్నారు. రామయ్యపట్నం వద్ద జెట్టీ నిర్మాణం చేపట్టాలని మత్స్యకార నేతలు కోరడంతో తప్పకుండా నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సోంపేట, బారువలను కలుపుతూ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టి ఆర్టీసీ బస్సు సౌకర్యం కావాలని మత్స్యకారులు కోరారు. ఈ కార్యక్రమాల్లో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొనగా ఎమ్మెల్యే అశోక్‌ను దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేతలు జీకే నాయుడు, సూరాడ చంద్రమోహన్, ఉప్పాడ శ్రీనివాస్, మద్దిల నాగేశ్వరరావు, కోదండరావు, మద్దు రాజారావు, వెదుళ్ల హరికృష్ణ, బీన ఆనంద్, నిట్ట గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

జేబీటీ పాఠశాలలో భోగి పండగ

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం అవలింగ్ జేబీటీ పాఠశాల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ముందస్తు భోగి పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆవు పేడతో తయారు చేసిన 50 వేల పిడకలను పేర్చి భోగిమంట కార్యక్రమాన్ని నిర్వహించారు. భోగి సంక్రాంతి ఆవశ్యకతను పాఠశాల వ్యవస్థాపకులు జోగు మహంతి మోహన్ గాంధీ విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించారు. దీనిని తిలకించేందుకు అవలింగి బుడితి చీడిపుడి పలు గ్రామాలనుండి ప్రజలు పాల్గొన్నారు.

వైసీపీ అధికార ప్రతినిధిగా కోట గోవిందరావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: వైసీపీ శ్రీకాకుళం జిల్లా అధికార ప్రతినిధిగా సీనియర్ నాయకులు కోట గోవిందరావును నియమిస్తూ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమదాలవలస మండలం తమ్మయ్య పేట గ్రామా నికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు కోట గోవిందరావు

మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంను తన నివాసంలో శనివారం మర్యాద పూర్వ కంగా కలిశారు. కోట గోవిందరావును వైసీపీ అధికార ప్రతినిధిగా పార్టీ అధిష్టానం నియమిం చింది. ఆ మేరకు ఆయన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంను కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని కోట గోవిందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పిలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

విశాలాంధ్ర-టెక్కలి: తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రధాన అనుచరుడు రేనాటి వీరుడు వడ్డెర జాతి ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన ఒడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంలో

స్థానిక ప్రభుత్వ అధికారులతోపాటు, శ్రీకాకుళం జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ శ్రీకాకుళం పార్లమెంటు సాంస్కృతిక విభాగ కార్యదర్శి ముడిదాన ఆనంద్ కుమార్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ ఎంసిహెచ్ ఆదినారాయణ, జనసేన పార్టీ నాయకులు హైకోర్టు న్యాయవాది ముడిదాన రాంప్రసాద్, స్థానిక వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: రానున్న రథసప్తమి దృష్ట్యా నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అధికారులకు సూచించారు. నగరంలోని అరసవల్లిలో అభివృద్ధి పనుల్లో భాగంగా తొలగించిన భవనాలను శనివారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం రథసప్తమిని రాష్ట్ర పండుగగా గుర్తించడం జిల్లా వాసుల అదృష్టమని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల వాహనాలను పార్కింగ్ చేసే స్థలం, క్యూ లైన్లో వచ్చే సామాన్య భక్తులకు సాధారణ దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాలను పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు అందుబాటులో తాగునీరు, ప్రసాదాలు ఉంచాలని అధికారులకు చెప్పారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారన్నారు ఈయనతోపాటు ఆలయ ఈవో భద్రాద్రి, డిఎస్పి వివేకానంద, సీఐ పైడపు నాయుడు, ఎస్సైలు పాల్గొన్నారు.

వివేకానంద తైలవర్ణచిత్ర రూపకర్త కేత

విశాలాంధ్ర - పొందూరు: ఈ నెల 12న (ఆదివారం) దార్శనికుడు, యువజనుల ఆశాజ్యోతి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆ మహానుభావుని తైలవర్ణ చిత్రాన్ని స్థానిక రామ్మోహనరావు కాలనీకి చెందిన యువ చిత్రకారుడు కేత శ్రీను రూపొందించారు. ఈ చిత్రం ఎంతో సహజసిద్ధంగా ఉండి ఆకట్టుకుంటోంది. గత పదిహేను ఏళ్ళుగా ఎన్నో తైలవర్ణ చిత్రాలను గీసి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇంతవరకు దాదాపుగా 150 చిత్రాలను గీశారు. కళింగాంధ్రలో నాటి ప్రఖ్యాత కవి అడిదం సూరకవి చిత్రం ఎక్కడా దొరక్కపోతే భక్తి సమాచారం మాసపత్రిక (విజయనగరం) సంపాదకులు సముద్రాల నాగరాజు కోరిక మేరకు ఓ ఊహా చిత్రాన్ని శ్రీను రూపొందించి కృతకృత్యుడయ్యాడు. వివిధ చిత్రకళాప్రదర్శనలలో పాల్గొని తన చిత్రకళావైభవాన్ని చాటుకున్నాడు. ముంబయిలోని ఓ విద్యాలయం నిర్వహించిన చిత్రకళా ప్రదర్శనలో సైతం పాల్గొన్నాడు. ఏకలవ్యుని తరహాలోనే గురువు లేకుండానే చిత్రకళను స్వయం కృషితో సాకారం చేసుకోవడం

ఎంతయినా అభినందనీయం. నాటి రవివర్మ నుంచి నేటి తుంబలి శివాజీ,మణిపాత్రుని నాగేశ్వరరావు, వాడాడ రాహుల్ పట్నాయక్ వంటి ప్రముఖ చిత్రకారులు గీసిన చిత్రాలను పరిశీలించి ఈ కళలోని మెళకువలను అవుపోశన పెట్టాడు. గతంలో ఈ చిత్రకారుని ప్రతిభను ఆమదాలవలస శాసనసభ్యుడు కూన రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ చిత్రకారుడు స్థానిక భాష్యం పాఠశాల బస్సు సర్వీసులో పనిచేస్తున్నాడు.

మినీ గోకులాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కూన

విశాలాంధ్ర - సరుబుజ్జిలి: కొన్నేళ్ళ క్రిందట ప్రతీ గ్రామం ఆవులతో నిండి సౌభాగ్య సుందరంగా కనిపించేవని, ప్రస్తుతం నవీనీకరణ, పట్టణీకరణ పేరుతో గ్రామాలనుండి పశువులకు ఆదరణ లభించటం లేదని, నవ్యాంధ్రలో కూటమి ప్రభుత్వం పశు సరంక్షణపై శ్రద్ధ చూపిస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సరుబుజ్జిలి మండల కేంద్రంలో నందికొండ కాలనీలో మినీగోకులాన్ని శనివారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే మాజీ విప్ కూన రవికుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూన మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్ర నిర్మాణంలో ప్రతి ఒక్కరు ప్రత్యక్షముగా లేదా పరోక్షంగా భాగస్వామ్యులు కావాలని అన్నారు. మన జాతి సంస్కృతిలో భాగమైన పశు సంరక్షణ పైన దృష్టి సారించాలని, పశు సంరక్షణకు ప్రభుత్వం తగు ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శివాల సూర్యనారాయణ, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు నందివాడ గోవిందరావు, మండల టీడీపీ అధ్యక్షులు అంబళ్ల రాంబాబు, స్థానిక నాయకులు ధవళ సింహాచలం, యండ రామారావు, కోమనాపెల్లి రవి, ఇల్లకాల ప్రభాకర్, యండ దొరబాబు, కుటికుప్పల కోటేశ్వర రావు, ఎంపీడీఓ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది మండల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అపూర్వ కలయిక

విశాలాంధ్ర - రణస్థలం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-1998 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు

అంతా కలసి శనివారం సమావేశం నిర్వహించారు. సుమారు 26 సంవత్సరాలు తరువాత అందరూ ఒకే వేదికపై కలుసుకున్నారు. అందరూ ఉద్యోగం, వ్యాపార రీత్య ఎక్కడ దెక్కడో స్థిరపడ్డారు వారంతా కలిసుకొని ఆనందాలు పంచుకున్నారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉంగరాడ శ్రీనివాసరావు, పైడినాయుడు రవి స్వామి నాయుడు, కోటేశ్వరరావు, బులుసు అదిత్య, గోవింద్, భవాని, గీత, సుధాకర్, మల్లికార్జున రావు తదితరులు ఉన్నారు.

గుండె పోటుతో డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-టెక్కలి: ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న బోసు అప్పలరాజు (53) గుండె పోటుతో శనివారం మృతి చెందాడు. ఆయన స్వగ్రామం యల్.యన్.పేట, అప్పలరాజుకు భార్య మంగమ్మ, కుమార్తె, కుమారుడు, తల్లి ఉన్నారు. ప్రతిరోజు



అక్కడ నుండి విధులకు హాజరవుతున్నాడు. శనివారం కూడా డ్యూటీ నిమిత్తం ఆయన డిపోకు హాజరవ్వవలసి యుండగా గుండెపోటుకు గురై మృతి చెందాడని తెలిసింది. ఈ విషయం తెలుసుకొని వెంటనే టెక్కలి డిపో అసిస్టెంట్ మేనేజర్ బి యస్ యన్ మూర్తి, అసోసియేషన్ నాయకులు అతని స్వగ్రామం వెళ్లి నివాళులు అర్పించి, అంత్యక్రియలు నిమిత్తం రూ.15వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

ప్రజా అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - పోలాకి: ప్రజా అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండలంలో శనివారం గొల్లలవలస పంచాయతీలో రోడ్డు ప్రారంభోత్సవం, కేసీ రోడ్డు తోటాడ నుండి డీపీన్ రోడ్డు వరకు వయా సంతలక్ష్మీపురం, గొల్లలవలస వరకు కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్డును కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి ప్రభుత్వం, ఇప్పటి

ప్రభుత్వం తేడాలను ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనపై గ్రామాల్లో ప్రత్యేక దృష్టితో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ముద్దాడ బైరాగినాయుడు, రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణం నాయుడు, డిఇ సత్యం నాయుడు,ఎంపీడీవో రవికుమార్ మండలనీటి సంఘ అధ్యక్షులు మిరియాపిల్లి వెంకట అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ ప్రతినిధి లుకలాపు రాంబాబు, సూరపు నారాయణదాసు, నియోజకవర్గ కోకన్వే నర్ కరుకోల రమేష్, మెండ రామారావు, పంచి రెడ్డి సింహాచలం, పంగ శ్రీను, పంచి రెడ్డి రాజులు, మండల పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు జలుమూరు, సారవకోట మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభానికి సిద్ధం

విశాలాంధ్ర - జలుమూరు : నరసన్నపేట నియోజకవర్గ పరిధి జలుమూరు సారవకోట మండలాల పరిధిలో పల్లె పండుగలో కోట్ల రూపాయలతో నిర్మించిన వివిధ మారుమూల గ్రామాల రహదారుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి పాల్గొంటారని ఆయా గ్రామ పార్టీ ప్రతినిధులు తెలిపారు. మండల కేంద్రంలో జలుమూరు నుండి బుడితి వరకు రెండు కోట్ల రూపాయలతో ఏడు కిలో మీటర్ల తారు రోడ్డును ఆదివారం ప్రారంభిస్తారని, అలాగే సారవకోట మండలం కుమ్మరి గుట పంచాయతీ సింగం వలస స్వామిపేట రహదారులు నిర్మాణాన్ని ప్రారంభిస్తారని, గోశాలలో వివిధ అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభిస్తారని ఆ గ్రామాల పార్టీ నేతలు తెలిపారు.

వాకర్స్ గవర్నర్‌గా కొంక్యాన మురళీధర్ ప్రమాణస్వీకారం

అభినందించిన అంతర్జాతీయ అధ్యక్షురాలు ప్రభావతి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : వాకర్స్ ఇంటర్నేషనల్-102 గవర్నర్‌గా కొంక్యాన మురళీధర్ ప్రమాణ స్వీకారం చేశారు. వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎం.ప్రభావతి నూతన గవర్నర్ కొంక్యాన మురళీధర్ తో పాటు క్యాబినెట్‌తో ప్రమాణ స్వీకారాన్ని జెడ్పి సమావేశ మందిరంలో శుక్రవారం రాత్రి చేయించారు. వాకర్స్ పూర్వ గవర్నర్ జామి నారాయణస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభావతి మాట్లాడుతూ నడకతో ఆరోగ్యం సిద్ధిస్తుందని, సామాజిక సేవతో మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. రెండింటిని కలబోసి సమాజానికి అందించడమే వాకర్స్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. 15 ఏళ్ళుగా వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థలో వివిధ హోదాల్లో పనిచేయడమే కాకుండా నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించే కొంక్యాన మురళీధర్ గవర్నర్గా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధిగా హాజరైన ఐతం ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు మాట్లాడుతూ మురళీధర్ నాలుగు దశాబ్దాలుగా అందిస్తున్న సామాజిక సేవతో నేడు వాకర్స్ గవర్నర్ స్థాయికి ఎదగడం ఆనందాన్ని ఇస్తోందన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు డాక్టర్ నాగేశ్వరరావు, ఐ. గున్నేశ్వరరావు, కర్రోతు సత్యం, ఎస్.వి.ఎం. రాజు, డి. సూర్యనారాయణమూర్తి, వి. సురేష్ బాబు, వి.సుబ్బరాజు తదితరులు మాట్లాడుతూ వాకర్స్ ఆరోగ్య సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు నిరంతరం కృషి చేస్తుంటారన్నారు. ఈ సందర్భంగా నూతన గవర్నర్ కొంక్యాన మురళీధర్ మాట్లాడుతూ తాను చేపట్టే సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలన్నింటికీ కుటుంబంతో పాటు మిత్రులు, సన్నిహితులు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. గవర్నర్గా పూర్తిస్థాయిలో లక్ష్యాలను నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొంక్యాన గోవిందరాజులు ట్రస్టు సభ్యులు కొంక్యాన రాధాకృష్ణ, కొన్న నరసింహమూర్తి, కె. గోవిందరావు, కొంక్యాన శివశంకర్, వాకర్స్ పూర్వ గవర్నర్లు కె.వి.రమణమూర్తి, గుడ్ల సత్యనారాయణ, ఇందిరాప్రసాద్, పి.జి. గుప్తా, సుగంధం సంజీవరావు, ఎస్.ఎస్.ఎస్.రాజు, తిరుపతిరావు, ఓంకారస్వామి, ఎస్.జోగినాయుడు, బి.వి. రవిశంకర్, కొంక్యాన వేణుగోపాల్, జేసీస్ శ్రీకాకుళం బ్రాంచి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జామి భీమశంకర్, జేసీఐ గ్రీన్సిటీ ప్రతినిధులు బెందాళం వరలక్ష్మీ, తమ్మినేని ఉషారాణి, గేదెల లక్ష్మీ, జి.తులసీబాయి, డి.కవిత, కె.సావిత్రమ్మ, సదాలక్ష్మీ, విజయలక్ష్మీ, వెంకటరమణమ్మ, కె.నరసింహమూర్తి, రాధాకృష్ణ, ప్రొఫెసర్ కామరాజు, పాండ్రంకి మురళీ, కుశరాజు, పొట్నూరు నాగేశ్వరరావు, బసవరాజు, సీనియర్ న్యాయవాదులు పైడి వేణుగోపాలం, డాక్టర్ ఎన్ని సూర్యారావు, కొంక్యాన సుభాష్, శ్రీసుమిత్రా కళాసమితి ప్రతినిధులు ప్రధాన విజయరాం, గుత్తు చిన్నారావు, మండవిల్లి రవి, శాలిహుండాం సర్పంచ్ కొంక్యాన ఆదినారాయణ, మూడు జిల్లాల నుంచి వాకర్సక్లబ్ ప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. తొలుత ప్రముఖ నృత్యకారిణి సంధ్యాచందన భరతనాట్యం, ప్రముఖ మెజీషియన్ శ్రీనివాసరాజు ఇంద్రజాల ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

వృత్తితోపాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలి

ట్రూ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ కృష్ణంరాజు

విశాలాంధ్ర - కవిటి : మానవ జీవితంలో ప్రతి ఒక్కరిలో బాధ్యతగా వృత్తితోపాటు సామాజిక బాధ్యత నిర్వహించాలని ట్రూ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ కృష్ణంరాజు తెలిపారు. ఈ మేరకు శనివారం మండలంలోని మాణిక్యపురం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ట్రూ హాండ్స్ ఫౌండేషన్ వారు 10 మంచాలు, పరుపులు అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఉండి కొన్ని వసతులు లేని కారణంగా పేషెంట్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇటీవల విష జ్వరాలతో అనేక మంది రోగులకు కుర్చీల పైన కూర్చోని సెలైన్ బాటిల్ పెట్టుకునే పరిస్థితి చూసిన కొంత మంది పెద్దలు, ప్రజాప్రతినిధులు ట్రూ హాండ్స్ సమస్తవారిని పరుపులు, మంచాలు కావాలని సహాయం కోరగా కోరిన వెంటనే ట్రూ హాండ్స్ అధ్యక్షులు డాక్టర్ నర్తు కృష్ణంరాజు ప్రభుత్వ ఆసుపత్రికి బెడ్లు అందజేశారు. ఈ సందర్భంగా మాణిక్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భాస్కరరావు మహంతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ట్రూ హ్యాండ్స్ సంస్థ వారికి మాణిక్యపురం గ్రామం ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని మేము కోరిన వెంటనే సహాయం అందజేసిన సంస్థ వారికి ధన్యవాదాలు తెలిపారు.ట్రూ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ నర్తు కృష్ణంరాజు మాట్లాడుతూ మా ట్రూ హాండ్స్ సంస్థ 2014లో స్థాపించబడిందని ట్రైబల్ ఏరియాలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని కోవిడ్ సమయంలో కూడా అనేక మందికి భోజనాలు పెట్టడం లాంటి కార్యక్రమాలు చేపట్టామని,ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఫీజులకు కట్టడం వంటి కార్యక్రమాలు చేపడుతుంటామని తెలిపారు. ట్రైబల్ ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి వారికి రోగాల పట్ల అవగాహన కల్పించామని తెలిపారు. ఈ సందర్భంగా ట్రూ హాండ్స్ సభ్యులకు,వైద్యులకు స్థానిక సర్పంచ్ లలిత దేవరాజ్ సాహు, ఎంపీటీసీ సభ్యులు సత్యవతి సంతోష్, గ్రామస్తులు ఘనంగా సత్కరించి మెమొంటోను అందజేశారు. అనంతరం ట్రూ హాండ్స్ ఫౌండేషన్ 2025 క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సోంపేట సిహెచ్సి వైద్యులు సురేష్ రెడ్డి, శ్రీలత, గ్రామస్తులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఊర్లు వెళ్తున్నారా... పోలీసులకు సమాచారమివ్వండి..

విశాలాంధ్ర - టెక్కలి : సంక్రాంతికి సొంత ఇల్లులకు వెళ్లే ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు శనివారం సూచించారు. ఇంటిని వదిలి ఊర్లకు వెళ్లే ప్రజలు తమకు సమాచారం అందిస్తే ఆ ఇల్లు పై నిఘా పెడతామని టెక్కలి సీఐ అంబటి విజయ్ కుమార్ ఆదేశాలతో ఆటో మైక్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఊర్లకు వెళ్లే సమయంలో ఇంటిలో విలువైన వస్తువులు అనగా బంగారు ఆభరణాలు, నగదు బీరువాలో పెట్టకూడదని, బ్యాంక్ లాకర్స్ లో పెట్టుకుని, మీరు ఊరు వెళుతున్నట్లు మీ ఇరుగుపొరుగు చుట్టాలకు తెలియపరిచి వెళ్లాలని తెలిపారు. ఎల్ హెచ్ ఎం ఎస్ యాప్ లో రిక్వెస్ట్ పెట్టి అప్లై చేశారని పోలీస్ వారికి తెలియజేయాలని అన్నారు. అలాగే పండగ సందర్భంగా భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ రోజులలో మద్యం సేవించి గ్రామాలలో కొట్లాటలు తగాదాలు పడకూడదని హెచ్చరించారు. కోడిపందాలు, పేకాట, లాటరీ డొక్కు ఆటలు వంటివి నిర్వహించ కూడదని, మద్యం త్రాగి వాహనాలు నడవరాదని, అతివేగం, ట్రిపుల్ రైడ్, హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణానికే ప్రమాదమని కనుక ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదని, గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించకూడదని, వీటిని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని పోలీసులు తెలిపారు.

ఓటమి విజయానికి నాంది : పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాసలో 41వ రాష్ట్ర టెన్నీకాయిట్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - పలాస : ఓటమి విజయానికి నాంది అని క్రీడాకారులు పోటీలలో పాల్గొనే సమయంలో ఓటమిని సులభంగా తీసుకుని గెలుపు కోసం కృషి చేస్తే విజయం సాధ్యమవుతుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శనివారం 41 రాష్ట్ర టెన్నీకాయిట్ పోటీలను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడాకారులుగా తయారవ్వాలని, జిల్లా కీర్తిని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. గతంలో క్రీడలకు ఎటువంటి ప్రోత్సాహం ఉండేది కాదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. చదువులతో పాటు క్రీడలు ఆడివించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుత క్రీడల్లో పురుషులతో సమానంగా బాలికలు పాల్గొనడం పట్ల వారికి తగురీతిలో ప్రోత్సాహం అందిస్తామన్నారు. పలాస క్రీడావె దానంలో ఏ క్రీడలు నిర్వహించినా విజయవంతం అవుతాయని, ఇక్కడ గెలుపొందిన క్రీడాకారులు జాతీయస్థాయిలో అనేక బంగారు పతకాలు సాధించారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. కార్యక్రమంలో పలాస ఎంఈఓ సిహెచ్ శ్రీనివాసరావు, ఎపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు, టీడీపీ నాయకులు పీరుకట్ల విఠల్రావు, టంకాల రవిశంకర్ గుప్తా, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, జోగ మల్లి, కొరికాన శంకర్, డాక్టర్ ఎం.మల్లేశ్వరరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ మజ్జి పున్నయ్య, పీఈటీలు శేఖర్ బాబు, హరి, పద్మలోచనరావు పాల్గొన్నారు.

బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వడ్డె ఓబన్న

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వడ్డె ఓబన్న అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. సామాన్యుల హక్కుల కోసం పోరాడిన వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనగావించి నివాళులర్పించి, అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వడ్డె ఓబన్న జయంతి ప్రభుత్వం కార్యక్రమంగా గుర్తించడంపై సంతోషం వ్యక్తం చేశారు. వడ్డె ఓబన్న 11 జనవరి 1807న నంద్యాల జిల్లా. సంజమల మండలంలోని నొస్సం గ్రామంలో జన్మించారు. ఆయన వడ్డె సుబ్బన్న, సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. వడ్డె ఓబన్న గ్రామ రక్షకునిగా (తలారి) పని చేసారు. అయితే, బ్రిటీష్ పాలనతో గ్రామ రక్షకుల జీతాలు రద్దు చేయబడిన తరువాత, రైతులపై అధిక పన్నులు విధించడం ప్రారంభం కావడంతో, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలైంది. 1845 సం,లో వడ్డె ఓబన్న ఈ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సుమారు 9,000 మంది సైనికులతో బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టారని అటువంటి వారి జీవిత చరిత్ర భావితరాలవారికి మార్గదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర రావు, జిల్లా వెనుకబడిన సంక్షేమ తరగతులు అధికారిణి బి అనురాధ, కలెక్టరెట్ ఏఓ సూర్యనారాయణ, జిల్లా బిసి సంక్షేమ సంగమ్ ఉపాధ్యక్షులు గుత్తు చిన్నరావు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి టేలెంట్ టెస్ట్‌లో సొండిపూడికి ద్వితీయ స్థానం

విశాలాంధ్ర - మందస : మండలం నారాయణపురం హైస్కూల్ లో శనివారం జిల్లా స్థాయి గ్రూప్ టాలెంట్ టెస్ట్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో ఇదే మండలం సొండిపూడి హైస్కూల్ చెందిన విద్యార్థులు రాణించారు. బాడ శ్రీజ, మట్ట హర్ష, జె నిహారిక, వై రూప్ కుమార్ లు జిల్లా స్థాయి పోటీలలో ద్వితీయ స్థానం సాధించి సత్తాచాటుకున్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుందర్ సాల్మన్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ముందు సంక్రాంతి కానుకగా గొప్ప విజయాన్ని అందించిన విద్యార్థులకు గ్రామస్థులు. ఉపాధ్యాయులతో కలిసి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు.

ఘనంగా అన్నవితరణ కార్యక్రమం

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : మండలం లోని సరుబుజ్జిలి గ్రామంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ సీతారామ యూత్ ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు మరియు చుట్టపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామా యువతకు శ్రీ సీతా రామ యూత్ ధన్యవాదలు తెలియచేశారు.

వైఎస్ఆర్ జిల్లా అధికార ప్రతినిధిగా బమ్మిడి

విశాలాంధ్ర - పలాస : వైఎస్ఆర్ జిల్లా అధికార ప్రతినిధిగా బమ్మిడి దుర్యో ధనను వైసీపీ అధిష్టానం నియమించింది. పలాస మండలం చినంచల ఎంపిటిసిగా వ్యవహారిస్తున్న దుర్యోధనను రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సూచనల మేరకు నియామకం జరిగింది. అలాగే జిల్లా వైసీపీ కార్యదర్శిగా కౌన్సిలర్ బొర క్రిష్టారావు, ఉపాధ్యక్షులుగా పైల వెంకటరావు (చిట్టి)లను నియమించారు.

కళాకారుడు గేదెల ప్రకాష్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - పలాస : పలాస మండలం రంగోయి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా సంక్రాంతి జానపద కళాజాతర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వివిధ కళాకారులతో పాటు కవిటి ఉద్దానం ప్రాంతానికి చెందిన కోయడాన్సు, రాజమ్మ, తదితర జానపద వేషాలతో ఎందరో ఆదరాభిమానాలు చూరగొంటున్న గేదెల ప్రకాష్‌ను దుశ్శాలువ కప్పి మెమెంటో అందించి సత్కరించారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలే దోహదం చేస్తాయి

విశాలాంధ్ర - కాశీబుగ్గ : మానసిక ఉల్లాసానికి క్రీడలే దోహద పడతాయని రెంటికోట పంచాయతీ సర్పంచ్ సాసనపూరి తిరుమల అన్నారు. శనివారం ఆర్‌పిఎల్ సీజన్-5 టోర్నమెంట్‌ను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు అందరు ఆడాలని, క్రీడలు ఆడితే మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. అలాగే రెంటికోట పంచాయితీ కార్యదర్శి సద్గున్ మాట్లాడుతూ క్రీడలు ఆడితే రోజంతా ఉల్లాసంగా ఉంటామని, అలాగే అందరు కలిసి కట్టుగా ఉండాలని అన్నారు. మ్యాచ్‌లో ఉండే క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ తనవంతుగా క్రీడాకారులకు పదివేల రూపాయలు మేనేజ్‌మెంట్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఖగేష్ దొర, మహేష్ హెరిరియా, సాసనపూరి నారాయణరావు, వేణు యాదవ్, ప్రవీణ్ డొక్కర, ఉమాపతి హెరిరియా, ఆనంద్ గుమ్మడి, మహేష్ దొర, సురేష్ దొర, ఈశ్వర రోత్య, బాలరాజు మంత్ర, శ్రీకాంత్ కుసిరెడ్డిలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ దేశ భవిష్యత్తు యువత మీద ఆధారపడి ఉందని తెలిపారు. వివేకానంద జీవిత చరిత్ర ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా చదవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్, శాంతి హేమ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద తాను జీవించే అతి తక్కువ కాలంలోనే ప్రపంచ ఖ్యాతి పొందారని, చికాగో నగరంలో ప్రపంచ మత సమ్మేళనంలో అతని ప్రసంగం భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలను, హిందూ మత ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియచేశారన్నారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్-1,2, చరిత్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు, పి.వేంకటేశ్వరరావు, ఢిల్లేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ వెల్ఫేర్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - సోంపేట : ఉత్తరాంధ్ర జిల్లాల బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అలాగే బీసీ లీగల్ సెల్ కలిసి రూపొందించిన డైరీని శనివారం సోంపేటకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సంపతిరావు రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీన ఢిల్లీరావు, అరుణ్‌కుమార్, బేసి లక్ష్మినారాయణ, రెల్ల తిమ్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగునికి వీల్ చైర్ అందజేత

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : నగర పరిధిలో శనివారం సింహద్వారం దగ్గర మెడికవర్ హాస్పిటల్ లో కనిమెట్ట గ్రామానికి చెందిన బొడ్డేపల్లి కిరణ్ కు డాక్టర్ దానేటి శ్రీధర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వీల్ చైర్ ను ప్రముఖ వైద్యులు, జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ అందజేశారు.

కబడ్డీ పోటీల్లో ఎమ్మెల్సీ రామారావు

విశాలాంధ్ర - సోంపేట : బారువ గ్రామంలో జరుగుతున్న ఉత్తరాంధ్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎమ్మెల్సీ నర్తు రామారావు శనివారం హాజరయ్యారు. నిర్వాహకులు రామారావుకు క్రీడాకారులకు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ క్రీడాకారులు పట్టు దలతో, మంచి కృషితో క్రీడల్లో నైపుణ్యం సంపాదించి జాతీయస్థాయి కబడ్డీలో ఉత్తరాంధ్ర కీర్తి ప్రతిష్టలు పెరిగేలా కృషి చేయాలని కోరారు.

అవధానంతో విద్యార్థుల్లో ఉన్నతమైన ప్రతిభ

విశాలాంధ్ర - సోంపేట : గణిత అవధానం ద్వారా విద్యార్థుల్లో మరింత ఉన్నతమైన ప్రతిభ సాధించేందుకు అవకా శాలు ఉంటాయని ప్రముఖ గణిత అవధాని మద్దు తిరుపతిరావు పేర్కొన్నారు. సోంపేటలో శనివారం కోచింగ్ సెంటర్‌లో గణిత అవధానాన్ని నిర్వహించి విద్యార్థుల్లో దాగియున్న సృజనాత్మకతను, ప్రతిభా శక్తిని వెలికి తీసేందుకు తిరుపతిరావు కృషి చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఘన మూలాలు, పంచమ మూలాలు, సమస్యా పూరణం, మనోసంకలనం, దత్తాంకం వంటి గణిత అంశాల్లో పృచ్ఛకుల ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ విద్యా ర్థులను ఎంతగానో ఆశ్చర్యపరిచి ఆనంద పరిచారు. డైరెక్టర్ తెల్లి ధర్మారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

మెలియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

- ఏ.ఐ.కె.ఎం.ఎస్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా
- ఎర్రదండు కదిలింది...
- మద్దతు తెలిపిన ఏ.ఎస్.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబయోగి

విశాలాంధ్ర - మెలియపుట్టి : మెలియాపుట్టి కేంద్రంగా ఐటిడిఏ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు వంకల మాధవరావు డిమాండ్ చేశారు. అఖిలభారత రైతుకూలీ సంఘం, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శనివారం మెలియాపుట్టిలో భారీ ర్యాలీ, ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి వంకల మాధవరావు మాట్లాడుతూ శ్రీకాకుళ సాయుధ గిరిజన రైతాంగ పోరాటం తర్వాత దేశవ్యాప్తంగా ఆదివాసీలకు ఐటిడిఏలు అప్పట్లో వచ్చాయని తెలియజేస్తూనే, జిల్లాల విభజన జరిగిన తర్వాత అత్యధిక గిరిజన జనాభా ఉన్న శ్రీకాకుళం జిల్లాకు ఐటిడిఏ లేకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన చెందారు. జిల్లాల విభజన సమయంలో ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోలేదని, ఇప్పుడున్న శ్రీకాకుళం జిల్లా ఎనిమిది నియోజకవర్గాలుతో 16 మండలాల్లో ఆదివాసీలలో ఐదు సబ్ ప్లాన్ మండలాలున్నాయని, తెలియజేస్తూనే వీటిలో ఒక్కటంటే ఒక్క గ్రామం సైతం 5వ షెడ్యూల్లో లేకపోవడం విచారకరమన్నారు. తక్షణమే మెలియాపుట్టి కేంద్రంగా ఐటిడిఏ ఏర్పాటు చేసి, ఆదివాసి గ్రామాలను ఐదువ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతుకులీ సంఘం చేస్తున్న ఆందోళనకు ఆదివాసి సంక్షేమ పరిషత్ నుండి సంపూర్ణ మద్దతుని సంఘీభావాన్ని ప్రకటించారన్నారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబయోగి మాట్లాడుతూ ఆదివాసీలకు రూల్ ఆఫ్ రోస్టర్ ఆరు శాతం ఉంటే అందులో కూడా దొంగ సర్టిఫికేట్లతో నాలుగు శాతం గిరిజనేతరలు ఉద్యోగాలు చేస్తున్నారని, ఆదివాసి సమస్యలపై ప్రశ్నించడానికి ఆదివాసిలకు ఈ జిల్లాలో ఒక ఎస్టి నియోజకవర్గ కూడా లేకపోవడం అన్యాయమన్నారు. ప్రస్తుతం అన్ని విధాలుగా ఇప్పుడున్న జిల్లాలో మెలియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటుకు భౌగోళికంగా అన్ని విధాలుగా బాగుంటుందన్నారు. గిరిజనేతర కులాలు షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చాలని రాజకీయ నాయకులు ఓట్ల కోసం అనేక తప్పుడు ప్రయత్నాలు చేస్తున్నారని, ఇలాంటి ప్రయత్నాలని అందరం ఐక్యంగా ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. నాడు ప్రతిపక్ష హోదాలో ఎన్నికల ప్రచారంలో పలాస, పాతపట్నంలలో జరిగిన బహిరంగ సభలలో చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లాకు ఐటిడిఏ ఇస్తామని ప్రజలకు వాగ్దానం చేశారని నాడిచ్చిన వాగ్దానం మాట నేడు నిలబెట్టుకోవాలని వాబ యోగి ప్రభుత్వానికి గుర్తు చేశారు. అనంతరం వివిధ సమస్యల పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ పాపారావుకు వినతిపత్రాన్ని అందించారు. అంతకు ముందు మెలియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయం వద్ద నుండి జంక్షన్ వరకు పలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. వంకలు మాధవరావు వాబయోగిలతో పాటు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఏఐఏఎంఎస్ జిల్లా అధ్యక్షులు మామిడి భీమారావు, ఐఎఫ్టియు జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి, మెలియాపుట్టి జడ్పిటిసి సభ్యులు గుడ ఎండయ్య, సర్పంచులు, సవర వెంకటేష్, జమ్మయ్య, భాస్కర్ రావు, పాపారావు, గౌరేసు, జనార్ధన, ఆదివాసి సంక్షేమ పరిషత్ సభ్యులు గణేష్ శ్రీను, పిడిఎస్.యు రాష్ట్ర కార్యదర్శి వినోద్, వారితో పాటుగా గిరిజన యువత, ఆదివాసి మహిళలు తదితరులు పాల్గొన్నారు. ధర్నా ర్యాలీ కార్యక్రమంలో ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా స్థానిక సభ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు విధులు నిర్వర్తించారు.

నాటు సారా తయారీపై దాడులు

విశాలాంధ్ర-జలుమూరు/పాతపట్నం: ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లో జరుగుతున్న నాటు సారా తయారీ అమ్మకాలపై శ్రీకాకుళం డిప్యూటీ కమిషనర్ ఎస్‌వివిఎస్ బాబ్జి రావు ఒడిస్సా రాష్ట్ర గంజాం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్లు సంయుక్తంగా శనివారం మధ్యాహ్నం దాడులు నిర్వహించారు. ఆంధ్రాలోని పాతపట్నం మరియు కొత్తూరు మండలాల యొక్క సరిహద్దు గ్రామాలు సింగపూర్ గురుసింగి, గూడా తమిళ్, గూడా గ్రామాలపై శ్రీకాకుళం డిపి ఈవో తిరుపతి నాయుడు మరియు ఎన్ఫోర్స్మెంట్లు ఏ ఈ ఎస్ డి వి జి రాజు ఒడిస్సా రాష్ట్ర గజపతి జిల్లా డిప్యూటీ సూపర్ అండ్ ఎక్సైజ్ విభూదిభూషణ వారి ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు. పాతపట్నం, కొత్తూరు, ఆమదాలవలస, నరసన్నపేట ప్రొఫెషనల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు ఒరిస్సా రాష్ట్ర గజపతి జిల్లా ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 7400 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి 1140 లీటర్ నాటు సారాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గరుడ వాహనంపై వెంకటేశ్వర స్వామి తిరువీధి

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం చీడిపూడి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి తిరువీధి కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. గరుడు వాహనంపై స్వామివారిని ఆలయం నుండి పురవీధుల్లో ఈ కార్యక్రమాన్ని వందలాది భక్తుల మధ్య నిర్వహించారు. ఆలయ అర్చకులు భక్తులను దీవిస్తూ ఆశీర్వచనాలు అందించారు. చీడిపుడి, బుడితి, అవలింగి గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధనుర్మాస సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు.

నేడు కాంగ్రెస్ విస్తృత సమావేశం

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రం సార్వకోటలో ఆదివారం సాయంత్రం మూడు గంటలకు కాంగ్రెస్ పార్టీ సమావేశం జరుగుతుందని సారవకోట మండల కమిటీ, నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మామిడి సత్యనారాయణ తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ అభిమానులు పలువురు పాల్గొవాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవలు మరెన్ని విషయాలపై చర్చించడం జరుగుతుందని సత్యనారాయణ తెలిపారు.

పశుగణ అభివృద్ధితోనే పల్లెల అభివృద్ధి

ఎంపీపీ కూర్మినాయుడు

విశాలాంధ్ర-జలుమూరు: పాడి బాగుంటేనే రైతులు బాగుంటారని రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని సారవకోట మండల అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు అన్నారు. సారవకోట గ్రామంలో పల్లె పండుగ భాగంగా మినీ గోకుశాలని ఆయన ప్రారంభించారు. గత ప్రభుత్వం పశు గణాభివృద్ధిని నిర్వీర్యం చేయడం ద్వారా డైరీ పరిశ్రమలు నాశనం చేసిందన్నారు. మినీ గోశాల ద్వారా శుభ్రత ఎండ పారిస్తం మెరుగ్గా ఉంటుందని పాడి అభివృద్ధి ద్వారా గ్రామస్థాయి నుండి అంతాఅభివృద్ధి జరుగుతుందని కోరినాయుడు అన్నారు. చిన్న సన్నకారు రైతులకు ఎస్టీ, ఎస్సీ మహిళా రైతులకు ఈ పరిశ్రమలు ఎంతో ఉపయోగకరమైన అన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక అనేక మారుమూల గ్రామాల రహదారుల అభివృద్ధి చెందుతున్నాయని ఆయన గుర్తు చేశారు. ఆయనతోపాటు అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా పూడి నేతాజి

విశాలాంధ్ర-కవిటి: వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా కవిటి మండలం జగతి గ్రామానికి చెందిన పూడి నేతాజిని నియమిస్తూ వైసిపి రాష్ట్ర పార్టీ కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నేతాజి మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన గౌరవంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వైయస్సార్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసుకు,నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వైసిపి జిల్లా ఉపాధ్యక్షునిగా మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ



విశాలాంధ్ర-జలుమూరు: వైసిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా జలుమూరు మండలం మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ నియమించబడ్డారు. పార్టీ ఆదేశాల మేరకు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ ఉత్తర్వులు జారీ చేశారు పార్టీ ఎటువంటి ఆశయాలతో జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిందో ఆ ఆశయాలు నెరవేరుస్తానని మాజీ ఎంపీపీ రామకృష్ణ అన్నారు. అచ్యుతాపురం సర్పంచ్ గా నగరికటకం ఎంపీటీసీగా జలుమూరు మండల అధ్యక్షులుగా పదవులను చేపట్టారు. పార్టీ ఆశయాలను నెరవేరుస్తానని ఆయన తెలిపారు.

13న పీజీఆర్ఎస్ రద్దు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జనవరి 13వ తేదీ భోగి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం శెలవు దినంగా ప్రకటించినందున శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరుగు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి శనివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, ఫిర్యాదులు చేసేందుకు వ్యయ ప్రయాసలు వృధా చేసుకొని జిల్లా పోలీసు కార్యాలయంకు ప్రజలు ఎవ్వరూ రావద్దని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తిరుపతి ఘటనపై రోజా మాటలు హాస్యాస్పదం

- తిరుపతి సంఘటన బాధాకరం
- ఆరోజు చీకటి దినం: ఎమ్మెల్యే కూన రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: గత ప్రభుత్వ హయాంలో తిరుపతి వెంకన్నస్వామి దర్శనం టికెట్లను బ్లాక్‌లో అమ్ముకున్న రోజా ఇప్పుడు వేదాలు వల్లించడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శనివారం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి లో జరిగిన సంఘటన చాలా బాధాకరమని దురదృష్టవశాత్తు ఇటువంటి ప్రమాదం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోజా సుమా రు 100 కోట్ల రూపాయల టికెట్లను బ్లాక్ లో అమ్మినదని వాటిపై ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారణ జరిపించాలని రవికుమా ర్ డిమాండ్ చేశారు. జరిగిన ప్రమాదాలను మానవతా దృక్పథంతో చూడకుండా వ్యవహరించటం రాజకీయ దురుద్దేశం కాదా అన్నారు. వైసిపి హయాంలో పడవ ప్రమాదంలో ఎంతోమంది చనిపోతే కనీసం ఆనాటి ముఖ్యమంత్రి జగన్ బాధితులను పరామర్శించిన పాపాన పోలేదన్నారు. తిరుపతి ఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి స్పందించి బాధిత కుటుంబాలకు మెరుగైన వైద్యం ప్రభుత్వమే అందించి స్వల్ప గాయాలైన వారికి లక్ష రూపాయలు బలమైన గాయాలైన వారికి ఐదు లక్షలు, మృతులకు 25 లక్షల రూపాయలు దేవస్థానం తరపున అందించేందుకు ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ప్రమాద బాధితులు చికిత్స పొందుతున్న సమయంలో వైసీపీ నాయకులు డబ్బులు కవర్లో పెట్టి అందించి చంద్రబాబుపై శాడీలు అబండాలు వేయమని చెప్పడం వైసిపి నీచ సంస్కృతికి అద్దం పడుతుందన్నారు. ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు ఉత్తర ద్వార దర్శనం దర్శించుకునేందుకు బారులు తీరారని ఈ నేపథ్యంలోనే తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందడం బాధాకరమన్నారు. ఆరోజు చీకటి దినంగా భావిస్తామన్నారు. మున్ముందు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు మానవతా దృక్పథంతో వ్యవహరించాలే కాని బురదజల్లే ప్రయత్నాలు చేయరాదని హితవు పలికారు. ఆయనతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

- జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: రానున్న సంక్రాంతి పండుగ ఆనందంగా జరుపుకోవాలని, ఎవరైనా పేకాట, కోడి పందాలు, డొక్కు ఆట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఓ పత్రిక ప్రకటన జారీ చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా పేకాట, కోడిపందాలు లాంటి చట్ట వ్యతిరేక పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని నిర్వాహకులు, అందుకు సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై నిఘా ఏర్పాటు చేశామని, అట్టి వారు పట్టుబడితే చర్యలు తప్పవన్నారు. సమాచారాన్ని సంబధిత పోలీస్ స్టేషన్ సీఐ,ఎస్సై లకు,శ్రీకాకుళం జిల్లా కేంద్రంగా జిల్లా ఎస్పీ 6309990800, స్పెషల్ బ్రాంచ్ సిఐ 6309990886,పోలీసు కంట్రోల్ రూమ్ డయల్ 100,పోలీసు వాట్సాప్ నెంబర్ 6309990933 తెలపాలని, వివరాలను తెలిపిన వారి వివరాలును గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు.

- ఎల్.హెచ్.ఎం.ఎస్ సేవలు ఉపయోగించుకోవాలి

పండగ సందర్భంగా ఎవరైనా తన స్వగ్రామానికి ప్రయాణం వెళ్తే వారి విలువైన బంగారు ఆభరణాలు, వస్తువులు లాకర్లో గాని లేదా తమ వెంట తీసుకుని వెళ్ళి భద్ర పరుచుకోవాలని పోలీసు వారు ప్రజల కోరకు అందుబాటులోకి తీసుకువచ్చిన లాక్డ్ హౌస్ మోనిటర్ సిస్టం (ఎల్.హెచ్.ఎం.ఎస్) సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంక్రాంతికి సొంత ఊర్లకు వెళ్లేవారు సంబంధిత పోలీసులకు వివరాలు తెలిపితే భద్రత పెంచుతామని, చిన్నపిల్లలు వాహనాలను నడిపించు వారి తల్లిదండ్రులు అలాగే మద్యం సేవించి వాహనాలను నడిపిన యెడల అటువంటి వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యులకు ఆనందగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

జొన్నవలస బాధితులకు పట్టాలు పంపిణీ

- ఎమ్మెల్యే కూన రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: కూటమి ప్రభుత్వం పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం చిన్న జొన్న వలస గ్రామానికి చెందిన 15 కుటుంబాలకు శనివారం టిడిపి కార్యాలయంలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల మేరకు చెరు వు గర్భంలో ఉన్న ఇళ్ళను ఇటీవల రెవెన్యూ అధి కారులు తొలగించారని, నిరాశ్రయులు అయిన కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఇళ్ల పట్టాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఒక్కో కుటుంబాని కి అదే గ్రామంలో 3 సెంట్లు ఇళ్ల స్థలం మంజూరు చేసినట్లు తెలిపారు. ఇళ్ల పట్టాలు మంజూరు చేసిన కుటుంబాలకు గృహాలు నిర్మించుకునేందుకు ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా హౌసింగ్ పథకాన్ని మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇల్లు పట్టాల మంజూరు చేసిన వారందరూ త్వరితగతిన ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. దీంతో పలు కుటుంబాలు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపద సమయంలో ఆదుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసి ల్దార్ రాంబాబు, ఆర్ఐ గోవిందరావు, మండల సర్వేయర్ బొడ్డేపల్లి గోపి, వీఆర్వో సంతోష్ ఉన్నారు.

మాదకద్రవ్యాల కోసం 'కెనైన్' అన్వేషణ

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : మాదక ద్రవ్యాల నిరోధానికి జరుగుతున్న కృషిలో భాగంగా జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక దృష్టితో బృంధాలను ఏర్పాటు చేసిన క్రమంలో శనివారం పట్టణంలో పోలీస్ జాగిలంతో ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎం. చిన్నంనాయుడు, రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితర సిబ్బందితో కలిసి పట్టణంలో రైలు నిలయం, పలు షాపింగ్ కాంప్లెక్సులు, అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు జరిపించారు. మాదక ద్రవ్యాలను పసిగట్ట గల పోలీస్ జాగిలం 'కెనైన్' సహాయంతో పకడ్బంధీగా తనిఖీలు నిర్వహించామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. పండుగ సీజన్ కావడంతో అక్రమార్కులు విచ్చలవిడిగా వ్యవహరించే అవకాశాలు లేకుండా నిఘాను తీవ్రం చేసామని తెలిపారు. అనుమానిత వ్యక్తులు ఏ ప్రాంతంలో ఉన్నట్లు స్థానికులు గుర్తించిన తక్షణం సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. పండుగ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళే వారు తమ రాకపోకలు, ఇంటి అడ్రస్ వివరాలను పోలీసులు తెలియజేయడం సురక్షితమని అన్నారు. విద్యార్ధులు మాదక ద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తుండాలని సి.ఐ కోరారు.

పాడితోనే రైతు సర్వతోముఖాభివృద్ధి

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధి తోనే రైతు సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శనివారం సైనూరులో ఉపాధి హామీ పథకం నిధులు రూ. లక్షా 15 వేలతో నిర్మించిన మినీ గోకులం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నష్టాలను చవి చూస్తున్న రైతులను గోకులాలతో ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అమూల్ ప్రాజెక్టు అంటూ ప్రభుత్వ రంగంలోని డైరీలను నిర్వీర్యం చేసి వైసీపీ నాయకులు సొంత డైరీలను అభివృద్ధి చేసుకున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షాన అను నిత్యం నిలుస్తుంది అన్నారు. మినీ గోకులాలు ద్వారా రాష్ట్రంలో క్షీర విప్లవం తీసికొని రావాలనేది సంకల్పం అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ పుచ్చ ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ లు అట్టాడ రఘు, దున్న షణ్ముఖరావు, చింత నారాయణ, టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ, చింత యోగి, కోనారి కిరణ్ కుమార్, ఎడి మట్ట రవికృష్ణ, ఎపివో తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ కేవీజీడీ బాలాజీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ ల క్షణాలు పుష్కలంగా ఉన్న వివేకానందుని ఆశయాలు నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ముని రామకృష్ణ, అకడమిక్ డీన్ కొర్ల మోహనకృష్ణ చౌదరి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వి. ముకుందరావు, పీవోలు వి.సింహాచలం, బి.శ్రీధర్, జి.ఈశ్వర రావు, టి.అసిరి నాయుడు, సింధూజ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు. ఈ ందర్భంగా స్వామి వివేకనంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.